


గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

విద్యార్థుల సంక్షేమం కోసమే

డైట్ చార్జీల పెంపు : కలెక్టర్

పెద్ద కొడప్‌గల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా గల గురుకుల పాఠశాలలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల సంక్షేమం కోసమే డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శనివారం పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో గల బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న కలెక్టర్‌కు విద్యార్థినులతో పాటు పాఠశాల సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీల పెంపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థినులు ప్రదర్శించగా కలెక్టర్ వీక్షించారు. దీంతో పాటుగానే పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పేరెంట్స్ మీటింగ్‌నుద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ సాంగ్వాన్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం 8 సంవత్సరాల అనంతరం డైట్ చార్జీలు పెంచిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం చార్జీలు పెంచిందని తెలిపారు. పెంచిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారం అందజేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటుగానే గత 16 సంవత్సరాల కాలంలో లేని విధంగా విద్యార్థినులకు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంచారని తెలిపారు. మెనూ చార్జీల పెంపుతో విద్యార్థులకు వారంలో రెండు రోజుల పాటు మటన్, 4 రోజులు చికెన్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, దీనిని ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్పగా స్థిరపడాలని సూచించారు. విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం కామారెడ్డి జిల్లాలో తొలి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మద్నూర్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక వసతి గృహాల్లో, గురుకుల పాఠశాలల్లో ఆహారం విషయంలో నాణ్యత లోపించకుండా ఫుడ్‌సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, వండిన ఆహారం కమిటీ వారు పరిశీలన చేశాకే విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అంతేగాకుండా వండిన ఆహారాన్ని మండల స్థాయి ఫుడ్ కమిటీ కూడా పరిశీలిస్తుందన్నారు. అనంతరం పాఠశాల డార్మెటరీ, టాయిలెట్స్ పరిశీలించి, పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ దశరథ్, మండల ప్రత్యేక అధికారి కిషన్, గురుకులాల జడ్‌వో ఫ్లోరెన్స్ రాణి, పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు మంత్రి పదవి దక్కేనా?



షబ్బీర్‌అలీ

మదన్‌మోహన్‌రావు

- రెండో విడత మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు
- జిల్లా నుంచి మంత్రి రేసులో ఇద్దరు సీనియర్ నేతలు
- ఢిల్లీ పెద్దలతో మంత్రి పదవిపై లాబీయింగ్
- త్వరలో మంత్రివర్గ విస్తరణపై క్లారిటీ
- జిల్లా నుంచి ప్రచారంలో షబ్బీర్‌అలీ, మదన్‌మోహన్‌రావు పేర్లు

కామారెడ్డి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అధిష్ఠానం రెండో విడత మంత్రివర్గ విస్తరణపై రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనేతలతో సంప్రదింపులు జరుపుతోంది. వీలైనంత త్వరగా నాలుగు క్యాబినెట్ పదవులను భర్తీ చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి వర్గ విస్తరణపై అధిష్ఠానంతో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండో విడత మంత్రి వర్గ విస్తరణలో కామారెడ్డి జిల్లా నుంచి ఎవరికి మంత్రి పదవి దక్కుతుందోనని చర్చజోరుగా సాగుతోంది. అయితే మొదటి నుంచి మంత్రి రేసులో కామారెడ్డి జిల్లాలో మైనార్టీ కోటలో సీనియర్ నేత షబ్బీర్‌అలీ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఉన్నారు. మొదటి విడతలో జిల్లా నుంచి ఎవరికి కూడా అవకాశం ఇవ్వలేదు. త్వరలో మంత్రివర్గ విస్తరణ చేపట్టనున్న నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు మంత్రి పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పెద్దలతో మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేస్తున్నట్లు ఆ పార్టీలో చర్చ సాగుతోంది.

మైనార్టీ కోటాలో షబ్బీర్‌అలీకి అవకాశం దక్కేనా?

ప్రస్తుతం ఉన్న మంత్రివర్గంలో మైనార్టీ కోటాలో ఎవరు కూడా లేరు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్‌అలీకి మైనార్టీకోటాలో మంత్రి పదవి దక్కుతుందనే ప్రచారం సాగుతోంది. వచ్చేనెలలో రాష్ట్రంలో ఐదు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ కానున్నాయి. అయితే ఈ పదవులను ఆ పార్టీ సీనియర్ నేతలతో భర్తీ చేసే అవకాశం ఉంది. ఆ లోపే రెండో విడత మంత్రివర్గ విస్తరణ చేపడితే షబ్బీర్‌అలీకి మైనార్టీ కోటాలో మంత్రి పదవి కట్టబెట్టి తరువాత ఎమ్మెల్సీ ఇస్తారనే ఆ పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. షబ్బీర్‌అలీ గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గం నుంచి రేవంత్‌రెడ్డి బరిలో ఉండడంతో టికెట్‌ను త్యాగం చేసి నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. దివంగత వైఎస్‌ఆర్ హయాంలో షబ్బీర్‌అలీ ఐదేళ్ల పాటు కీలకమైన విద్యుత్‌శాఖ మంత్రిగా పని చేశారు. రాష్ట్రంలో పదేళ్ల పాటు ఆ పార్టీ అధికారం కోల్పోయినప్పటికీ షబ్బీర్‌అలీ కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ వచ్చారు. అనంతరం కాంగ్రెస్ అధికారంలోకి రావడం షబ్బీర్‌అలీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ప్రభుత్వ సలహాదారుడిగా నియమించింది. అయితే మంత్రి వర్గంలో మైనార్టీలకు అవకాశం కల్పించాలని నిర్ణయిస్తే షబ్బీర్‌అలీకి మొదటి చాన్స్ ఉంటుందని కొందరు ఆయన అనుచరులు భావిస్తున్నారు.

రేసులో మదన్‌మోహన్‌రావు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే భారీ మెజార్టీతో గెలుపొందిన మదన్‌మోహన్‌రావుకు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొదటిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి 24 వేలకుపైగా మెజార్టీతో గెలిపొందారు. అయితే మొదటి విడత క్యాబినెట్‌లో మంత్రిగా తనకు అవకాశం ఇవ్వాలని మదన్‌మోహన్‌రావు ఆశించారు కానీ చోటు దక్కలేదు. మదన్‌మోహన్‌రావుకు ఏఐసీసీ పెద్దలతో మంచి సత్సంబంధాలు ఉండడం రెండో విడత మంత్రివర్గ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి వస్తుందనే భావన అనుచరవర్గాల్లో కలుగుతోంది. అంతేకాకుండా టీపీసీసీ ఐటీ సెల్ చైర్మన్‌గా పని చేశారు. ఆయన రాహుల్‌గాంధీకి అత్యంత సన్నిహితుడు కావడం మరింత కలిసి రానుంది. ఈ సన్నిహిత్యమే ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పార్టీ సీటు తీవ్ర పోటీలో సైతం దక్కడానికి కారణమైంది. వీటికి తోడు మదన్‌మోహన్‌రావుకు పలు దేశాల్లో ఐటీ కంపెనీలు ఉండగా ఐటీ రంగంలో ఆయనకు ప్రావీణ్యం ఉంది. యూఎస్, లండన్, న్యూజిలాండ్ లాంటి దేశాల్లో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కంపెనీ, ఔట్‌సోర్సింగ్ ప్రొడక్ట్‌లను ఉత్పత్తి చేయడం వంటి బిజినెస్‌లో అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో రెండో విడత క్యాబినెట్‌లో విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని ఆయన ఆశిస్తున్నట్లు తెలిసింది.

ఢిల్లీ పెద్దలతో లాబీయింగ్

త్వరలో రెండో విడత మంత్రివర్గ విస్తరణ కాంగ్రెస్ అధిష్ఠానం చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు మంత్రి పదవికై తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఏఐసీసీలో వీరిరువురికి ఉన్న పలుకుబడిని ఉపయోగించి ఖచ్చితంగా మంత్రి పదవి వస్తుందని గంటాపదంగా చెబుతున్నారు. మొదటి విడతలో జరిగిన మంత్రివర్గ కూర్పులో భాగంగా వెలమ సామాజిక వర్గానికి చెందిన జూపల్లికి మాత్రమే అవకాశం దక్కింది. రెండో విడతలో ఆ సామాజిక వర్గానికి ఒక మంత్రి పదవి దక్కుతుందని ప్రచారం జరుగుతుండగా కామారెడ్డికి చెందిన మదన్‌మోహన్, ఆదిలాబాద్ నుంచి ప్రేమ్‌సాగర్‌రావు పోటీ పడుతున్నారు. ఇందులో ఢిల్లీ పెద్దలు మదన్‌మోహన్‌రావుకే అండగా ఉన్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రెండో విడత మంత్రి వర్గ విస్తరణలోనైనా జిల్లా నేతలకు పదవి దక్కుతుందో లేదో చూడాలి.

పోటీ ప్రపంచానికి దీటుగా

విద్యార్థినులను తయారు చేయాలి



బోర్లం మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న పోచారం, కాసుల

బాన్సువాడ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విద్యతో పాటు పోటీ ప్రపంచంలో విజయం సాధించేలా విద్యార్థినులను తయారు చేయాలని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు పెంచిన డైట్, కాస్మెటిక్ చార్జీలకు శనివారం బాన్సువాడ మండల పరిధిలోని బోర్లం మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో న్యూ కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరై ప్రారంభించారు. అనంతరం వంటశాల, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ విద్యార్థినులు తమ తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం తమ భవిష్యత్తు నిర్మాణం కోసం కష్టపడి చదవాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారు అవుతారని ఆయన సూచించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మంచి భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మెనూ చార్జీలను రెట్టింపు చేసిందన్నారు. అదేవిధంగా విద్యార్థినులకు ప్రభుత్వం ప్రారంభించిన న్యూ కామన్ డైట్ మెనూ ప్రతిరోజూ తప్పకుండా అమలు చేయాలన్నారు. గురుకుల పాఠశాలలపై ఎన్నో ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని తొలగించి విద్యార్థులకు చదువుతో పాటు మంచి భోజనం అందించినప్పుడే శారీరకంగా, మానసికంగా ఎదిగి తమ ఉన్నత లక్ష్యాలను చేరేందుకు పోటీ ప్రపంచానికి దీటుగా పోటీపడేలా విద్యార్థినులను ప్రోత్సహించాలని ఆయన ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గురుకుల పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుంది

ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం బాన్సువాడ నియోజకవర్గం నుంచి హైదరాబాద్‌లోని కోకాపేటలో నూతనంగా నిర్మించిన దొడ్డి కొమురయ్య నూతన భవన ప్రారంభోత్సవానికి వాహనాల్లో కురుమ సంఘం సభ్యులు బయలుదేరేందుకు ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అగ్రో చైర్మన్ కాసుల బాలరాజులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.



స్థానిక సంస్థల రిజర్వేషన్ల వైపు అందరి చూపు

- గ్రామాల్లో ఎక్కడ చూసినా స్థానిక సంస్థల ఎన్నికల చర్చే..
- ఇప్పటికే కసరత్తు ప్రారంభించిన అధికార యంత్రాంగం

7

దొంగ నోట్ల ముఠా గుట్టురట్టు



జిల్లా కేంద్రంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సింధూశర్మ

- హైదరాబాద్ కేంద్రంగా దొంగనోట్ల తయారీ
- బోయిన్‌పల్లిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో గుట్టుగా దొంగనోట్ల ప్రింట్
- రూ.60లక్షల వరకు 500ల నోట్ల నకిలీ కరెన్సీ
- ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.56.90లక్షల నకిలీ నోట్ల స్వాధీనం
- పరారీలో మరో ఇద్దరు నిందితులు
- ఇప్పటికే బిచ్కుందలో రూ.3.10లక్షలు నకిలీ నోట్ల చెలామణి చేసిన ముఠా
- ఆరుగురిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- వివరాలను వెల్లడించిన ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి టౌన్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కేంద్రంగా దొంగనోట్లను తయారుచేస్తూ జిల్లాలో చెలామణి చేస్తున్న ముఠాను కామారెడ్డి పోలీసులు పట్టుకున్నారు. తెలంగాణ, కర్ణాటకతో పాటు రాజస్థాన్, ఉత్తరఖండ్, మహారాష్ట్రలకు చెందిన 8 మంది ఒక ముఠాగా ఏర్పడి హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో గల అంటిలియా అపార్ట్‌మెంట్‌లో దొంగనోట్లను తయారు చేస్తున్నట్లు ఎస్పీ సింధూశర్మ వెల్లడించారు. శనివారం కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 13న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బాన్సువాడ పట్టణ శివారులోని కొయ్యగుట్ట వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ కారు కొద్దిదూరంలో ఆపి పోలీసులను చూసి తిప్పుకొని వెళ్లేందుకు ప్రయత్నించారని కారును వెంబడించి పట్టుకోగా కడపత్రి రాజగోపాల్, కొలవార్ కిరణ్‌కుమార్, రమేష్‌గౌడ్‌లు కారులో రూ.30లక్షల నకిలీ నోట్లను తరలిస్తుండడంతో పోలీసులు స్వాధీన ం చేసుకున్నారు. ఈ ముగ్గు రు వ్యక్తులు బిచ్కుంద, బాన్సువాడ ప్రాంతాలకు చెందిన వారిగా గుర్తించారు. ఈ నకిలీ నోట్ల కేసును లోతుగా విచారించేందుకు బాన్సువాడ, పిట్లం పోలీసు అధికారులతో పాటు సీసీఎస్ సిబ్బందితో ఒక టీ ం ఏర్పాటు చేశామన్నారు. దొంగనోట్ల చెలామణిపై ఈ ముగ్గురు వ్యక్తులతో పాటు ఇంకా ఎవరికైనా సంబంధం ఉందనే దానిపై విచారణ ముమ్మరంగా చేపట్టామని తెలిపారు. ఈ ముగ్గురిని విచారించగా హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో గల అంటిలియా అపార్ట్‌మెంట్‌లోని పెంట్‌హౌజ్‌ను రూ.1లక్షకు అద్దెకు తీసుకుని దందా సాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణకు చెందిన రాజగోపాల్, కర్ణాటకకు చెందిన హుస్సేన్‌పీరాలు ఇద్దరు నకిలీనోట్ల తయారీ, చెలామణికి పెట్టుబడి దారులని, ఉత్తరఖండ్‌కు చెందిన రాధాకృష్ణ, రాజస్థాన్‌కు చెందిన కమలేష్, సుక్రీమ్‌లు నోట్లను తయారు చేస్తారని, జిల్లాకు చెందిన కిరణ్‌కుమార్, రమేష్‌గౌడ్ ముంబాయికి చెందిన అజయ్ ఈశ్వర్‌లు దొంగనోట్లను చెలామణి చేస్తారని తెలిపారు. పట్టుబడిన వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసుల బృందం హైదరాబాద్‌లో ని అపార్ట్‌మెంట్‌కు వెళ్లి తనిఖీ చేసి వివరాలు సేకరించారు. ఈ దొంగనోట్ల ముఠా అపార్ట్‌మెంట్‌లో కంప్యూటర్, కలర్‌ప్రింటర్ సహాయంతో మొత్తం రూ.60లక్షల వరకు రూ.500ల నకిలీనోట్లను ముద్రించినట్లు పోలీసులు గుర్తించారు. ఇందులో అపార్ట్‌మెంట్‌లోనే రూ.26.90లక్షల విలువ చేసే దొంగనోట్లను స్వాధీనం చేసుకున్నారు. అక్కడే హుస్సేన్‌పీరా, భరద్వాజ్, అజయ్‌లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వివరించారు. కోలవార్ కిరణ్, రమేష్‌గౌడ్‌లు రూ.3.10లక్షల నకిలీ నోట్లను బిచ్కుంద మండలం, గ్రామాల్లో చెలామణిచేస్తూ నకిలీ నోట్ల దందా కొనసాగిస్తూ వచ్చారు. ఈ డబ్బులను విజయవంతంగా చెలామణి చేయడంతో మిగితా రూ.30 లక్షల నకిలీ కరెన్సీని రాజగోపాల్ హైదరాబాద్ నుంచి తీసుకుని వచ్చాడు. ఈ డబ్బులను తీసుకొని రాజగోపాల్‌ను బాన్సువాడ బస్టాండ్‌లో దింపేందుకు వెళ్తుండగా తనిఖీలు చేస్తున్న పోలీసులకు పట్టుబడ్డారు. ఆరుగురు నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు. రాజస్థాన్‌కు చెందిన కమలేష్, సుక్రుమ్‌లు పరారీలో ఉన్నారని వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి నకిలీ నోట్లతో పాటు కంప్యూటర్ పరికరాలు, కలర్‌ప్రింటర్, కలర్ ఇంక్ బాటిల్స్, పేపర్ బండిల్స్, పేపర్ కట్టర్స్, స్టీల్‌పేపర్ కలర్ రిబ్బన్, టీఎస్ 17 జీ 1036 నెంబర్ గల కారు ఆరు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. మార్కెట్‌లో చెలామణి చేసిన నకిలీ నోట్లను గుర్తించేందుకు నిందితులను కస్టడిలోకి తీసుకుని లోతుగా విచారణ చేపడుతామని ఎస్పీ వివరించారు. వీరంతా దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయాలని, అమాయక ప్రజలను మోసగించి అధికం గా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో నకిలీ నోట్ల దం దాను ఎంచుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. నకిలీనోట్ల దం దా చేస్తున్న ముఠా సభ్యులను పట్టుకోవడానికి, కేసు ను ఛేదించిన సీసీఎస్ సీఐ శ్రీనివాస్, బాన్సువా డ టౌన్ సీఐ అశోక్, పిట్లం ఎస్ఐ రాజు, సీసీఎస్ ఎస్ఐ ఉస్మాన్, ఏఎస్ఐ రాజేశ్వర్, హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్ గణపతి, రాజేందర్, శ్రావణ్‌లను ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న నకిలీనోట్లు, సామగ్రి

గ్రూప్-2కు సర్వం సిద్ధం



కామారెడ్డిలోని పరీక్షా కేంద్రంలో హాల్‌టికెట్ నెంబర్లు వేస్తున్న సిబ్బంది

- నేడు, రేపు రెండు రోజుల పాటు పరీక్షలు
- కామారెడ్డిలో 19 పరీక్ష కేంద్రాలు
- హాజరుకానున్న 8,085 మంది అభ్యర్థులు
- కేంద్రాల వద్ద అభ్యర్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్
- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

కామారెడ్డి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-2 పరీక్షలు ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే పరీక్ష నిర్వహణ కేంద్రాలను గుర్తించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మొత్తం 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనుండగా 8,085 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 144 సెక్షన్ పోలీసులు విధించనున్నారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్‌ను వేయనున్నారు.

రెండు రోజుల పాటు పరీక్షలు

గ్రూప్-2 పరీక్షలను రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. పేపర్-1 (జనరల్ స్టడీస్, ఎబిలిటిస్) ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్- 2 (హిస్టరీ, పాలటి అండ్ సొసైటి) మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు, సోమవారం పేపర్- 3 (ఎకానమి అండ్ డెవలప్‌మెంట్) ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్-4(తెలంగాణ మూమెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్) మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. పరీక్ష ప్రారంభానికి అర గంట ముందుగానే గేట్లు మూసి వేయనున్నందున అభ్యర్థులు సకాలంలో హాజరుకావాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సీఎస్‌లు, డీవోలు, అబ్జర్వర్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, బయోమెట్రిక్ అధికారులను, ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించారు.

అభ్యర్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్

అభ్యర్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్ నిర్వహిస్తారు. పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్‌పై ఇన్విజిలేటర్‌లు అవగాహన కల్పిస్తారు. ఓఎంఆర్ షీట్‌లో జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన బ్లాక్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాల్సి ఉంటు ంది. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. హాల్‌టికెట్‌పై తాజా పాస్‌పోర్టు సైజ్ ఫొటో అతికించాలి. డౌన్‌లోడ్ చేసిన హాల్‌టికెట్‌పై ఫొటో సరిగా లేకపోతే అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతకం ధ్రువీకరణ పత్రం అందించాల్సి ఉంటుంది.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుశాఖ 144 సెక్షన్‌ను అమలు చేయనుంది. పరీక్ష సమయంలో కేంద్రం సమీపంలో జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్‌లు మూసివేయాలని పోలీసులు ఆదేశించారు. కేంద్రాల్లోకి ఎలక్ర్టానిక్ పరికరాలు మొబైల్ ఫోన్‌లకు అనుమతి లేదు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలి. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్‌ను, బ్లూ, బ్లాక్ బాల్‌పెన్నుతో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటీటి కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలి. మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఆర్మూర్ మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగిరే వరకు కార్యకర్తలు విశ్రమించవద్దని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్మూర్ పట్టణంలోని 12వార్డులో 81వ బూత్ నూతన కమిటిని వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ మున్సిపాలిటీలో ప్రతీ బూత్‌లో బూత్ కమిటీలను వేసి రానున్న మున్సిపల్ ఎన్నికలకు సిద్దంగా ఉండాన్నారు. బూత్ జీతేంగేతో - దేశ్ జీతేంగే అని ప్రధాని నరేంద్రమోదీ వారు ఇచ్చిన నినాదంతో ప్రతీ కార్యకర్త బూత్ విషయంలో బూత్ కమిటీలను వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంచెట్టి గంగాధర్, జెస్సు అనిల్, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, జాగిర్ధార్ శ్రీనివాస్, కలిగోట ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

రేపు సీనియర్ సాఫ్ట్‌బాల్ బాలుర జట్టు ఎంపిక

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం పురుషుల సీనియర్ జిల్లా జట్టు ఎంపికకు పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గంగామోహన్‌లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 16న ఉదయం 9గంటలకు క్రీడా మైదానంలో జిల్లా కోచ్ నరేష్‌కు రిపోర్టు చేయాలని కోరారు.

ప్రైవేటు వాహనాలను కట్టడి చేసిన అధికారులు

నవీపేట,డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): నవీపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రైవేటు వాహనాల సంచారాన్ని శనివారం అధికారులు కట్టడి చేశారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోకి ఇటీవల ప్రైవేటు వాహనాల సంచారం పెరిగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు మండల కేంద్రంలో ప్రతి శనివారం జరిగే మేకల సంత సందర్భంగా వచ్చే లారీలు, ట్రక్కులను బస్టాండ్ ప్రాంగణంలో నిలిపి ఉంచడంతో పాటు మేక మందలను సైతం బస్టాండ్‌లోకి తీసుకురావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఆర్టీసీ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులతో పాటు పోలీసు ఉన్నతాధికారులు సైతం ఫిర్యాదు చేశారు. శనివారం నిజామాబాద్-2 డిపో డీఎం సాయన్న ఆధ్వర్యంలో బస్టాండ్‌కు సంబంధించిన మూడు ద్వారాల వద్ద సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి బస్టాండ్ ప్రాంగణంలోకి ప్రైవేటు వాహనాలు రాకుండా కట్టడి చేశారు. ప్రైవేటు వాహనాలు బస్టాండ్ ప్రాంగణంలోకి వస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీకి సంబంధించిన ఉన్నతాధికారులు, కంట్రోలర్ మహేష్ తదితరులున్నారు.

ధనుర్మాస ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ


నగరంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి సహాయ కమిషనర్

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి):పరమ పవిత్రమైన గోదాదేవి పాటించిన ధనుర్మాస జెండా బాలాజీ ఉత్సవాల పోస్టర్‌ను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇంచార్జి సహాయ కమీషనర్ శ్రీరాం రవీందర్‌గుప్త ఆవిష్కరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జెండా బాలాజీ మందిర్‌లో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ధనుర్మాస ఉత్సవాలకు సంబంధించిన వివరాలతో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజచార్య, జయరాజ్ జోషి, ఆలయ జూనియర్ అసిస్టెంట్‌లు ప్రశాంత్‌కుమార్, ఆంజనేయులు, జాలిగం గోపాల్, రాజా నరేందర్‌గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

● బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నూతన పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో బిసిటియు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు అమలు చేయాలని నాలుగు పెండింగ్ డిఏలను అమలు చేయాలన్నారు. గురుకుల, ఆదర్శ, కేజీబివిలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, రవికుమార్, రామకృష్ణ, బాబు, రమణస్వామి, రమేష్, గంగోనె సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల నిరసన

పెర్కిట్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీలు, 66మోసాలు అబద్దపు వాగ్దాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేయడాన్ని ఖండిస్తూ బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంచెట్టి గంగాధర్, ద్యాగ ఉదయ్, కలిగోట గంగాధర్, ఆకుల రాజు, జెస్సు అనిల్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్‌లకు జరిమానా

మోర్తాడ్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): మండలంలోని గాండ్లపేట్ పెద్ద వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్‌లను పట్టుకున్నట్టు తహసీల్దార్ సత్యానారాయణ జరిమానా విధించారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.5వేల చొప్పున మూడు ట్రాక్టర్‌లకు రూ.15వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

బోధన్‌రూరల్,డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి మంచి ర్యాంకులు సంపాదించి తల్లిదండ్రులు, విద్యాసంస్థలకు మంచి పేరు తెచ్చి పెట్టాలని దిక్సూచి కార్యక్రమ ముఖ్య అతిథి శ్రీహరి తిరునగర్, నరహరి నాయక్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని సాయి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్, ప్రణాళికలు అనే అంశంపై దిక్సూచి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి ప్రణాళికలతో విద్యనభ్యసించాలని అప్పుడే అనుకున్న మార్కులు సాధించి విజేతగా నిలబడవచ్చాన్నారు.ఈ కార్యక్రమంలో జీవన్ రావు, వై.శ్రీనివాస్ రావు, పాఠశాలల యాజమాన్యం జయప్రకాష్, పూదోట జయప్రకాష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి సంతమల్లన్న ఉత్సవాలు

వేల్పూర్,డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో గొల్లకుర్మ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15నుంచి 18వ తేదీ వరకు శ్రీ సంతమల్లన్న కళ్యాణ మహోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని యాదవ సంఘం సభ్యులు తెలిపారు.

నందిపేట ఎస్సైగా చిరంజీవి బాధ్యతలు

నందిపేట, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): నందిపేట పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా ఎం.చిరంజీవి శనివారం బాధ్యతలు చేపట్టారు. నందిపేట ఎస్సైగా పని చేసిన ఎ.హరిబాబు ఉన్నతాధికారులు నిజామాబాద్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో జగిత్యాల్ జిల్లా మెట్‌పల్లి ఎస్సైగా పని చేస్తున్న ఎం.చిరంజీవి నందిపేట ఎస్సైగా బదిలీపై వచ్చారు.. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం.చిరంజీవి కుటుంబసభ్యులతో కలిసి కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహరాజ్ ఆశీస్సులు పొందారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : బోధన్ ఎమ్మెల్యే


సాలూర పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


నాగిరెడ్డిపేటలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారిణి రత్నం


విద్యార్థులకు కాస్మెటిక్ కిట్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని రాకాసిపేటలో గల ఇంటిగ్రేటెడ్ వసతి గృహంలో భోజన మెనూను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వసతి గృహ పరిసరాలను పరిశీలించారు. వంటశాలను పరిశీలించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. గణితం, ఆంగ్లం సబ్జెక్టులలో భయాన్ని వీడనాడాలని విద్యార్థులకు సూచించారు. ఏకగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడంతో కన్నవారి కలలు నిజం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, శరత్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, వార్డెన్, విద్యార్థులు ఉన్నారు.

● పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎమ్మెల్యే

బోధన్ పట్టణంలో శనివారం సీఎస్ఐ చర్చి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు క్రైస్తవ సోదరులు క్రిస్మస్ శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, చర్చి పాస్టర్లు అంతయ్య చౌదరి, పాస్టర్ విన్‌సెంట్, పాస్టర్ థామస్, జ్యోతిరాజ్, హెడ్‌వర్డ్, ప్రసాద్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

● సాలూరలో అంబులెన్సును ప్రారంభించిన బోధన్ ఎమ్మెల్యే

ప్రజలకు వైద్య, ఆరోగ్య సిబ్బంది మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, శరత్ రెడ్డి, నాగేశ్వర్ రావు, మందర్నా రవి, అల్లె జనార్ధన్, అల్లె రమేష్, 108జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రెసిడెన్షియల్ హాస్టళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన డైట్, మెనును పలువురు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పిప్రి రోడ్‌లో గల వేల్పూర్ గురుకుల పాఠశాలను విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్‌రెడ్డి పాఠశాలను పరిశీలించి నూతన డైట్ మెనును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌లు సుదర్శన్, పూర్ణచందర్‌రావు, చంద్రిక, హాస్టల్‌వార్డెన్‌లు జయశీల, షబానసురేష్, పాల్గొన్నారు.

ఎడపల్లి: రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలో చదివే విద్యార్థుల కొరకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మంచిగా రాణించి ఉత్తమ ఫలితాలు సాధించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

మోర్తాడ్: రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి విద్యాలయాలను దేవాలయాలు మార్చేందుకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని రాష్ట్రసహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మజ్యోతిబాపూలే పాఠశాలను సందర్శించారు.ఈ కార్యక్ర మం లో తహసీల్దార్ సత్యానారా యణ, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, కాం గ్రెస్ నాయకులు రాజు, మోత్కు భూమన్నమహిపాల్‌రెడ్డి, రంజిత్, నవీద్,గంగాప్రసాద్, గిర్మాజీగోపి,మనోజ్‌నీరజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెండోర: రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య, ఆహారం మౌళిక సదుపాయాల కల్పన విషయంలో దృఢ సంకల్పంతో పని చేస్తున్నామని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోచంపాడ్ బాలికల, బాలుర రెసిడెన్షియల్ సాంఘీక సంక్షేమ బాలికల బపాఠశాలలో కామన్‌డైట్ కార్యక్రమాన్ని ఈరవత్రి అనిల్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో వనజ, మండల విద్యాధికారి శ్రీనివాస్, రెసిడెన్షియల్ సాంఘీక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్‌లు సురేందర్, చంద్రశేఖర్, గోదావరి, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: విద్యార్థులతోనే దేశభవిష్ ఆధారపడి ఉందని, గురుకులాలను బలోపేతంలో భాగంగా మెస్‌చార్జీలను పెంచి విద్యార్థులను ప్రభుత్వం కాపాడుకుంటుందని టీజీ ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. శనివారం బాల్కొండ మండల కేంద్రంలోని మైనారిటీ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌ను సందర్శించి యూనిఫాం, డైట్ పథకాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ 200శాతం పెంచిందని ఆయన తెలిపారు. దేశ చరిత్రలో ఒకే సారి ఇంత పెద్దమొత్తంలో పెంచడం ఎక్కడ జరగలేదన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాన్ని అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో బాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి, ప్రిన్సిపాల్ చందన, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతతో పరిశుభ్రమైన వాతవరణంలో విద్యార్థులకు అందించాలని రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఆయన డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నళిని, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ఎస్సై షరీఫ్, కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, సాయిరెడ్డి, గంగాధర్, శ్రీనివాస్, ఇబ్రహీం, వాసుబాబు, నవీన్ గౌడ్, , తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ద కనబరిచి భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఎంఈవో శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని కేజీబీవీ పాఠశాలను హాస్టల్‌ను ఆయన సందర్శించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ద పట్ల గుర్తు చేస్తూ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా డైట్ మెను ఆవిష్కరించి ఆపరేటింగ్, ప్రొసెజర్స్‌ను ఆవిష్కరిం చారు. మునిపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినిల తల్లిదండ్రులతో ఎంపీడీవో సతీష్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం పెంచిన డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు తల్లిదండ్రులకు, విద్యార్థుల కు వివరించారు. ఈ కార్యక్ర మంలో కేజీబీవీ, మహాత్మజ్యోతిబాపూలే ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

కోటగిరి: సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే డైట్ చార్జీలు తక్కువగా ఉండడంతో మెరుగైన వసతులు కల్పించలేకపోయామని ప్రస్తుత ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచడంతో విద్యార్థులు మెరుగైన వసతులు అందించే అవకాశం ఏర్పడిందని తహసీల్దార్ గంగాధర్ పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని మైనారిటీ జూనియర్ కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైట్ చార్జీలు 40శాతం పెంచడంతో పాటు కాస్మోటిక్ చార్జీలను సైతం 200శాతానికి పైగా ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మొబిన్ ఖాన్, నాయకులు మనోహర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: గత ప్రభుత్వాల కంటే ప్రస్తుత ప్రభుత్వాలు పిల్లల బాగోగుల పట్ల శ్రద్ధ వహించడం అభినందనీయమని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం హాస్టళ్లలో కాస్మెటిక్ చార్జీలు, డైట్ చార్జీలు పెంచిన సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం పెర్కిట్ మహిళ ప్రాంగణంలోని జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి సందర్శించారు. విద్యార్థులతో కలిసి హాస్టల్‌లో భోజనం చేశారు. ఈకార్యక్రమంలో ఎంఈవో, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవీపేట: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర, బీసీ బాలుర హాస్టళ్లను శనివారం అధికారులు సందర్శించారు. స్థానిక బీసీ బాలుర హాస్టల్‌లో న్యూ కామన్ డైట్ మెనూ చాట్‌ను ఎస్ఐ వినయ్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగనాథ్, హాస్టల్ వార్డెన్ నర్సింలు తదితరులున్నారు.

నాగిరెడ్డిపేట: ప్రభుత్వం హాస్టల్, రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారిణి రత్నం ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ఆమె స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారితో కలిసి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ అరుణ్, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.

లింగంపేట: గురుకులాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు 40శాతం, కాస్మెటిక్ చార్జీలు 200శాతం పెంచడంపట్ల లింగం పేట మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంబురాలు జరుపుకున్నారు. ప్రభుత్వం 8సంవత్సరాల తరువాత డైట్ చార్జీలను, 16సంవత్సరాల తరువాత కాస్మోటిక్ చార్జీలను పెంచిందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాలు, విద్యార్థులు ఉన్నారు.

కమ్మర్‌పల్లి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి సుచికరమైన నాణ్యమైన భోజనాలు అందించాలని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సదాశివ్, కార్యదర్శి శాంతికుమార్, కాంగ్రెస్ నాయకులు బుచ్చిమల్లయ్య, రాజేందర్, సూర స్వామి, కుంట ఆనంద్, కొమ్ముల గణేష్, విడిసి ఉపాధ్యక్షుడు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి రాజారాం అన్నారు. ఆయన శనివారం మండలంలోని బాలికల గురుకుల పాఠశాలల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నిజాంసాగర్: మండల కేంద్రంలోని కస్తూ ర్బా గాంధీ విద్యాలయంలో శనివారం ఉదయం బాలికలకు అందించే అల్పా హారాన్ని ఎంఈవో అమర్ సింగ్ పరిశీలించారు బాలికలకు మెనూ ప్రకారం గా అల్పాహారాన్ని అందించడమే కాకుండా నాణ్యమైన భోజనాన్ని అందిం చాలని ఉపాధ్యాయురాలకు సూచించారు. మెనూ పకడ్బందీగా అందించా లని ఆయన అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు మధ్యాహ్నం అందించే భోజనాన్ని రుచికరంగా అందించాలన్నారు.

దోమకొండ: ఉమ్మడి దోమకొండ, బీబీపేట మండలాల్లో శనివారం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనుని వసతి గృహాల్లో ప్రారంభించారు. అన్ని వసతి గృహలలో ఒకే విధమైన భోజన పద్ధతులపై, తల్లిదండ్రులు విద్యార్థులతో సహ భోజనాలు నిర్వహించారు. నూతన మెను వెంటనే అమలులోకి తీసుకురానున్నట్లు ఆయా వసతి గృహాల వార్డెన్‌లు తెలిపారు.

గాంధారి:ప్రభుత్వ హాస్టల్‌లో శనివారం నుంచి పెరిగిన మెను ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించారు. విద్యార్థులతో కలిసి అధికారులు భోజనాన్ని చేసి మెను ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన నూతన మెను ప్రకారం విద్యార్థులకు భోజనం పెడతారని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, వార్డెన్ పాల్గొన్నారు.

సదాశివనగర్: విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విషయాలలో తగుజాగ్రత్తలు తీసుకోవాలని జడ్పీ సీఈవో చందర్‌నాయక్ అన్నారు.మండలంలోని కుప్రియల్ జ్యోతిబాపూలే బాలికల వసతి గృహాన్ని శనివారం తనిఖీచేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేసి భోజనాన్ని పరిశీలించారు. డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సందర్భంగా విద్యార్థులతో కలిసి సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్,ఉపా ధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్: పేద వర్గాల విద్యార్థులకు పోషకాహారం అందించడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం కొత్త ఆహార మెనూ తీసుకు వచ్చింది. శనివారం బీర్కూర్ మండల కేంద్రం లోని కస్తూర్బా, జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలతో పాటు బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం భోజనాన్ని అందించారు.


బీర్కూర్‌లో..


నిజాంసాగర్ కస్తూర్బాలో అల్పాహారాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో



తాడ్వాయిలో విద్యార్థులకు డైట్ పట్టికను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

కోనాసముందర్‌లో వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం


స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

కమ్మర్‌పల్లి, డిసెంబరు 14: (ఆంధ్రజ్యోతి) మండలంలోని కోనాసముందర్ గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు బారులతీరి స్వామివారి దర్శించుకున్నారు.ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం జరిగింది. ఆలయ అర్చకులు జిమ్మిగారి సుధాకర్‌శర్మ, అనుదీప్ శర్మ, నరేందర్ శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, స్వామివారి కల్యానోత్సవ కార్యక్రమాలు నిర్వహిం చారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు కంతి సాయన్న, ఉపాధ్యక్షుడు ఎలిషాల భూమయ్య కోశాధికారి రాజగంగారాం, కమిటీ సభ్యులు దుంపల విజయ్‌కుమార్, సామ రాజేశ్వర్ రెడ్డి, ఎంసి గౌడ్ స్వామివారి కల్యానోత్సవ సందర్భంగా పట్టు వస్త్రాలు, తలాంబ్రాలు బాసింగాలు సమర్పించి కుటుంబసభ్యులతో కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సామ బాపురెడ్డి, డైరెక్టర్‌లు, గ్రామమాజీ సర్పంచ్ ఇంద్రాలరూపరాజేందర్, మండల మాజీ వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్, మాజీ ఉప సర్పంచ్ పేరం లింబాద్రి, వివిద పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు వివిద గ్రామాలనుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని కట్నకానుకలు సమర్పించుకున్నారు. జాతరా సందర్భంగా కమ్మర్‌పల్లి పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునుంచే భక్తులు కొండపైకి చేరుకున్నారు. అనంతరం స్వామివారి పల్లకీని కొండపై చుట్టు ప్రదక్షిణ చేయించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కక్షలు, క్షణికావేశంతో సాధించేది ఏమీలేదు

● సీనియర్ సివిల్ న్యాయాధికారి నసీం సుల్తాన

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): రాజీమార్గమే రాజామార్గమని, కక్షలు, క్షణికావేశంలో ఏమి సాధించలేమని, డబ్బు, సమయం వృధా అవుతుందని సీనియర్ సివిల్ న్యాయాధికారి నసీంసుల్తాన అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ఆమె హాజరై పలు కేసులను పరిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో జునియర్ సివిల్ న్యాయాధికారివేముల దీప్తి, సెకండ్ క్లాస్ మెజి స్ట్రేట్ గట్టు గంగాధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, ఉపాధ్యక్షుడు పోడెటి శంకర్, ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, న్యాయవాదులు బ్యాంకు సిబ్బంది, పోలీస్, సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలి

భీమ్‌గల్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు పౌష్టికాహారాన్ని సమయనుకూలంగా అందజేయాలని తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్ ఆదేశించారు. శనివారం పట్టణ కేంద్రంలోని బీసీ వసతిగృహంలో ప్రభుత్వం పెంచిన కాస్మెటిక్ చార్జీల జాబితాను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వెల్లడించారు.తహసీల్దార్ వెంట కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు స్వామి, నర్సయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు ఉన్నారు.

ముస్తాబైన చిట్టాపూర్ ఆలయం

ముప్కాల్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): దత్తపూర్ణిమ సందర్భంగా ఆదివారం దత్తజయంతిని పురస్కరించుకొని బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలోని సాయిబాబా ఆలయంలో ముస్తాబైంది. శనివారం గ్రామంలోని ఆలయంలో సాయిబాబాకు పుణ్యాహవచనం, కలశ స్థాపన, యజ్ఞం నిర్వహించారు. నేటి దత్తజయంతిని పురస్కరించుకొని పూర్ణహుతి, అభిషేకం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవాదాయ కమిటీ వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారు తెలిపారు.

అంకాపూర్‌లో రక్తదాన శిబిరం

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో గంగాదేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 42మంది యువకులు రక్తదానం చేసినట్టు అసోసియేషన్ అధ్యక్షుడు వినోద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పలుమార్లు రక్తదానం చేసిన పడకంటి స్వామిని అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూమేష్, వెంకట్‌రెడ్డి, మహేంధర్, సాయి, ప్రణాయ్, అశోక్, ఇండియాన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలి

మోర్తాడ్,డిసెంబరు14(ఆంధ్రజ్యోతి):మండలంలోని 30పడకల ఆసు పత్రిలో మండల ప్రజలు వైద్యసేవలు వినియోగించుకోవాలని వీడీసీ అధ్య క్షుడు జక్కం అశోక్ కోరారు. శనివారం మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఆసుపత్రిలో సేవల గురించి అడిగితెలుసుకున్నారు. డెలివరి కేసులు చేస్తున్నారని మండల ప్రజలు డాక్టర్‌లను పొందాలని అన్నారు. డెంటల్ డాక్టర్ నవీన్, డాక్టర్ సునీత, డాక్టర్ స్నేహ, ఫార్మసిస్ట్ సంజీవ్, ఎఎన్ఎం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

దేవాంగ సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఆర్మూర్ పట్టణంలో ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా గడ్డి ప్రకాష్, ఉపాధ్యక్షులుగా దోంద రమేష్, కుంటల గంగాధర్, ప్రధానకార్యదర్శిగా రాస రాము, సంయుక్త కార్యదర్శులుగా కొండుక రాజేందర్, భూమేని రాజేందర్, రాస సురేష్, నవీన్, కోశాధికారులుగా సత్యనారాయణ, మహేష్, రేగుల్ల గంగాధర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర దేవాంగం సంఘం అధ్యక్షుడు చౌళ రాజేశ్వర్ హాజరయ్యారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బెస్కి నారాయణ, కొంగి సదాశివ్, జిల్లాలోని వివిధ గ్రామాల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

మెండోర, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన అగ్ని ప్రమాద బాధితులు గొల్ల దేవమల్లు, తక్కల సాయన్నలకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆర్థిక సహయం చేశారు. ఈ ఆర్థిక సహయాన్ని డీసీసీబీ డైరెక్టర్ మండల అధ్యక్షుడు నాగంపేట్ శేఖర్, బీఆర్ఎస్ నాయకులు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మాచర్ల రాజారెడ్డి, మాజీ జడ్పీటీసీ తలారి గంగాధర్, బోల్లపల్లి నవీన్‌గౌడ్, మాచర్ల రాజారెడ్డి, గోపిడి గంగారెడ్డి, మిట్టపల్లి మోహన్‌రెడ్డి, ఏలేటి శీరనివాస్, కొప్పెల సాయన్న, ముస్కు రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో అయ్యప్పస్వామి ఆరట్టు ఉత్సవం

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జంబిహన్మాన్ ఆలయ ఆవరణలో అయ్యప్పసేవ సమితి ఆధ్వర్యంలో శనివారం అయ్యప్పస్వామి ఆరట్టు ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప విగ్రహ మూర్తికి పూజలు చేసి అయ్యప్ప ఆలయం నుంచి పాతబస్టాండ్, పెద్దబజార్, చిన్నబజార్‌ల గుండా అయ్యప్ప భజనలతో ఆరట్టు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గురుస్వామి నగేష్‌శర్మ, అయ్యప్ప సేవ సమితి అధ్యక్షుడు పెంట జలంధర్, మీసాల రాజేశ్వర్, చేపూర్ ధనుంజయ్, కోలు శేఖర్, ఉదయ్, ఖాందేశ్ శ్రీనివాస్, బోర్ల గోపాల్, నర్సారెడ్డి, గంగాధర్‌గౌడ్, గోర్లు సురేష్, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



అవదూత విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా అవదూత జయంతి

● వైభవంగా సాగిన శోభాయాత్ర ● ముస్తాబైన ఆలయం


ముస్తాబైన ఆలయం

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): దిగంబరా.. దిగంబరా.. శ్రీపాద దిగంబరా.. అంటూ భక్తుల నామస్మరణలతో అవదూత జయంతి ఉత్సవం ఘనంగా సాగింది. జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైన సంత్ ఆచార్య మఠంలో కొలువుదీరిన అవదూత స్వామి జయంతిని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో అవదూత విగ్రహాన్ని ఉంచి నగర పూర వీధులగుండా శోభాయాత్రను నిర్వహించారు. భక్తులు భజనలు, భక్తిపాటలతో శోభాయాత్రకు ఘనంగా స్వాగతం పలుకగా దిగంబరా.. దిగంబరా.. శ్రీపాద దిగంబరా.. అంటూ నామస్మరణతో సాగింది. శోభాయాత్రకు భక్తులు నీరాజనాలు పలుకుతూ స్వామిని కొలిచారు. ఆలయానికి చేరుకున్న శోభాయాత్రకు ఆలయ అర్చకులు మనోహర్ మహారాజ్, మాధవ్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు దత్తజయంతి ఉత్సవాలు

మార్గశిర మాస పౌర్ణమిన జన్మించిన దత్తాత్రేయ జయంతి ఉత్సవాన్ని ఆదివారం జరుపుకోనున్నారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అంశంగా భక్తులచే పూజలందుకునే దత్తాత్రేయుడిని భక్తులు ఆరాధిస్తారు. దత్త జయంతి ప్రతియేటా మార్గశిర పౌర్ణమినాడు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. జిల్లా వ్యాప్తంగా దత్తాత్రేయుని ఆలయాల్లో అభిషేకాలు, దత్త హోమాలు, అన్నప్రసాదాలు, నిర్వహిస్తారు. గ్రహచార రిత్య గురుదోషం ఉన్నవారు దత్తాత్రేయుడి ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహిస్తే దోషం తొలగిపోతుందని భక్తులు భావిస్తారు. చేపట్టిన ప్రతీ పనిలో విజయం అందుకోవాలంటే గురు అనుగ్రహం తప్పనిసరి దత్త జయంతి రోజున ఏ భక్తుడైతే దత్తాత్రేయుడిని దర్శించుకొని పూజిస్తారో గ్రహచార రిత్య గురు గ్రహం అనుకూలత కలుగుతుందని భక్తులు భావిస్తారు. దత్తాత్రేయుడు భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలుస్తాడని పిలువగానే పలికే దేవుడిగా భక్తులు ఆయనను పూజిస్తారు. దత్తుడి అనుగ్రహం కోసం భక్తులు స్వామికి ఇష్టమైనటువంటి గోవును పూజిస్తారు. సకల దేవతలకు నిలయమైన గోవు దత్తాత్రేయుడికి ప్రీతికరమని పురాణాలు తెలుపుతున్నాయి.

ముస్తాబైన ఆలయాలు..

జిల్లా వ్యాప్తంగా దత్తాత్రేయుడి ఆలయాల్లో జయంతి ఉత్సవాలకు ముస్తాబు అయ్యాయి. ఆలయాలను విద్యుత్ దీపాలు, పందిరిలు, మామిడి తోరణాలతో సుందరంగా తీర్చి దిద్దారు. ఉదయం నుంచి ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమాలు జరుగనుండటంతో అందుకు తగిన ఏర్పాట్లను ఆలయ కమిటీలు ఏర్పాటు చేశాయి. దత్త జయంతి సెలవుదినం రావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ దత్త ఆలయాలైన సంత్ ఆచార్య మఠం, మాధవనగర్ సాయిబాబా ఆలయంలో గల దత్త ఆలయం, తాడెంలోని దత్త ఆలయం, శబరిమాత ఆశ్రమం, వర్నిరోడ్‌లోగల దత్త హనుమాన్ మందిరం, 100 ఫీట్ రోడ్‌లోగల దత్తాత్రేయ ఆలయం, మల్లారంలో గల దత్త ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరుగనున్నాయి.

భక్తిశ్రద్ధలతో దత్త వేడుకలు


దత్త జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

ఎల్లారెడ్డి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కళ్యాణి గ్రామ ఆవరణలోని దోర్ దొండేశ్వర మహారాజ్ ఆశ్రమం వద్ద ఉన్న దత్తాత్రేయ ఆలయంలో ఎల్లారెడ్డి భగలాముఖి పీఠం నిర్వాహకులు క్రాంతి పటేల్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించి వివిధ పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించి ఘనంగా దత్త జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు. క్రాంతి పటేల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సృష్టికి గురువు, దత్తాత్రేయుడు. ఆయనను పూజిస్తే త్రిమూర్తులను పూజిస్తే వచ్చే ఫలితాలు వస్తాయని ఆయన నిత్యం ఆరాధన చేస్తే బుద్ధి, జ్ఞానం, సంతానం, ఆయుష్షు, ఆరోగ్యం వంటి ఫలితాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల, పట్టణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మద్నూర్: ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో దత్త జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రెండు రోజులుగా దత్త మందిరాల్లో ఉత్సవాలు జరుగుతున్నాయి. శనివారం పూర్ణిమను పురస్కరించుకొని దత్త జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మం డల కేంద్రంలోని మాణిక్ ప్రభు మందిరం, తడి హిప్పర్గాలోని బసవేశ్వర ఆలయంలో సలా బత్పూర్ దత్త జయంతి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉమ్మడి మద్నూర్ మండలంలో భక్తులు దత్త జయంతి వేడుకలకు తరలివచ్చారు. ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. తెల్ల వారు జాము నుంచి భక్తులు ఆలయాలకు చేరుకొని వేడుకలు పాల్గొన్నారు. దత్త జయంతి వేడుక లకు వచ్చిన భక్తులకు అన్నప్రసాద ప్రసాదవితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

బిచ్కుంద: దత్తాత్రేయ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని దత్తాశ్రమంలో విద్యుత్ దీపాలంకరణ, పూలతో అలంకరణ చేపట్టి దత్తాత్రేయ జయంతిని నిర్వహించారు. మహారాష్ట్ర, కర్ణాటక, నారాయణఖేడ్, సంగారెడ్డి, జహీరాబాద్ ప్రాంతాలతో పాటు నియోజకవర్గంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న వితరణ చేపట్టారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్

రామారెడ్డి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కామన్ డైట్ మెనూలను బాధ్యతాయుతంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో, కళాశాలల్లో, వసతి గృహాల్లో విధి విధానాలను ప్రతిఒక్కరూ సక్రమంగా పాటించాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండలం ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాలకు శనివారం ముఖ్య అతిథిగా ఆయన హాజరై వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం మంజూరు చేసిన కామన్ డైట్ చిత్రపటంలో పెట్టిన విధి విధానాలను ప్రతిఒక్కరూ ప్రభావితం చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం చేప డుతున్న సంక్షేమ పథకాల గురించి విద్యార్థుల తల్లిదండ్రుల శ్రేయస్సుకోసం అనేక పథకాలు ప్రా రంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. మోహన్‌రెడ్డి, రామారెడ్డి, ఉప్పల్ వాయి ఎస్సీ బాలుర వసతి గృహాల సంక్షేమ అధికారులు జైపాల్, నాగరాజు ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్


మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ భవన సముదాయం ఇదే



నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయితీ ఇదే

అందరి చూపు.. రిజర్వేషన్ల వైపు

● గ్రామాల్లో ఎక్కడ చూసినా స్థానిక సంస్థల ఎన్నికలపైనే చర్చ..
● ఇప్పటికే కసరత్తు ప్రారంభించిన అధికార యంత్రాంగం
● గెలుపు వ్యూహాల్లో ప్రధాన రాజకీయ పార్టీలు

నిజాంసాగర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లు ఎలా ఉంటాయనే దానిపై అందరు దృష్టి కేంద్రీకరించారు. ప్రభుత్వం సంక్రాంతి కానుకగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించింది. ఇప్పటికే అధికార యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికలపై కసరత్తు ప్రారంభించింది. గ్రామాల వారీగా ఓటర్ల జాబితా వార్డుల వివరాలను జిల్లా పంచాయితీ కార్యాలయానికి నివేదించారు. జిల్లాలో ఆరు లక్షల 36 వేల 392 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు మూడు లక్షల 29 వేల 7 మంది కాగా పురుషులు మూడు లక్షల 6,560 మంది ఉన్నారు. జిల్లాలో ఇతరులు 15 మంది ఓటర్ల జాబితాలో నమోదై ఉన్నారు. జిల్లాలో 25 మండలాల్లో 353 గ్రామ పంచాయతీలు 4885 వార్డులు ఉన్నాయి. మూడు విడతలుగా జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు జరుగుతుంది. 25 మండలాల్లో 4,697 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. గత నెల 5వ తేదీ నుంచి కుటుంబ సర్వేను పకడ్బంధీగా నిర్వహించి అధి కార యంత్రాంగం సర్వే డేటాను కంప్యూటర్‌లో పొందుపరు స్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దమవుతున్నా ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేసేందుకు నిమగ్నమయింది. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డు సభ్యులు రిజర్వేషన్ల వారీగా ఎంపిక చేసుకునేందుకు కసరత్తు జరుగుతుంది. రిజర్వేషన్లకు అనుగుణంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులని ఎన్నికల బరిలో దించి అధిక సీట్లు సంపాదించాలని ఆలోచనలో ఉన్నారు. కాని ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలులో మండల గ్రామస్థాయి నాయకులు అసంతృప్తిగా ఉన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులనే సర్పంచ్ వార్డు సభ్యులను ఎన్నికల బరిలో దింపి అధిక మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవాలని ధీమాలో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లాలో అన్ని మండలాల్లో టీఆర్ఎస్ మద్దతుదారులను పోటీలో దింపి సీట్లను కైవసం చేసుకునేందుకు ఇప్పటికే మండల గ్రామస్థాయిలో ప్రణాళిక రూపొందించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలై అధికారం కోల్పోయిన తెలంగాణ రాష్ట్ర సమితి స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకోవాలని ప్రణాళిక ఇప్పటికే రూపొందించారు. రిజర్వేషన్లు అనుగుణంగానే అభ్యర్థులను ఎంపిక చేయాలని సమాలోచనలో ఉన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు మళ్లీ స్థానిక సంస్థల్లో గ్రామ పంచాయతీలను కైవసం చేసుకోవాలని ధీమాలో ఉన్నారు. భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని 25 మండలాల్లో యువతను బరిలోనికి ఆలోచనలు ఉన్నప్పటికీ రిజర్వేషన్లు ఏ మేరకు ఏ క్యాటగిరికి కేటాయిస్తారోనని, రిజర్వేషన్లు జనవరి మొదటి వారంలో రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసేందుకు అధికార యంత్రాలు పనిలో ఉన్నారు. జిల్లాలోని 535 గ్రామ పంచాయతీలో తాజా మాజీ సర్పంచులు రిజర్వేషన్ అనుకూలిస్తే ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. జిల్లాలో గ్రామస్థాయిలో బీఆర్ఎస్ క్యాడర్ బలంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ క్యాడర్‌ను కాంగ్రెస్ పార్టీలో కలుపుకునేందుకు ఇప్పటికే అధికార పార్టీ ఎమ్మెల్యేలతో రహస్యంగా మంతనాలు జరిపినట్లు తెలిసింది కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలే బీఆర్ఎస్ విజయానికి కారణం అవుతాయని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారు. గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన గ్రామాలలోనికి కాంగ్రెస్ నాయకులు వెళ్లి ఓటు అడుగుతే ఎదురుచుక్క ఎదురవుతుందని భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా జరగనున్నాయి. ఇక జిల్లాలోని 25 మండలాల్లో ఎక్కడ చూసినా రిజర్వేషన్ల పైన గ్రామాల కూడలిలో టీ హోటల్లు స్థానిక చర్చలు జరుపుకుంటున్నారు. ఇక రిజర్వేషన్లు ఏ కేటగిరీకి ఎంత శాతం కేటాయి స్తారని వేచి చూడాల్సిందే.



లింగంపేటలో మత్తడి కాలవకు బెడ్ వేయించిన అధికారులు

కాలువ పనులను పరిశీలించిన నీటి పారుదల శాఖ ఏఈ

● కాలువలో బెడ్ వేసిన కాంట్రాక్టర్

లింగంపేట, డిసెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మత్తడి కాలువ పనుల మరమ్మతు పనులపై ఆంధ్రజ్యోతిలో నాణ్యతకు తిలోదకాలు అనే శీర్షికతో వచ్చిన కథనానికి నీటి పారుదల శాఖ అధికారులు స్పందిచారు. పనులను ఏఈ మధు పరిశీలించారు. అధి కారులు దగ్గర ఉండి కాలువకు బెడ్ వేయించారు. పనులను నాణ్యతగా చేపడుతామని ఏఈ అన్నారు. పనులలో నాణ్యత పాటించక పోతే బిల్లులు చెల్లించేది లేదని ఆయన తెలియజేశారు.

పిక్కలు పీకుతున్న కుక్కలు

● పట్టించుకోని అధికారులు



మోపాల్ గ్రామంలో కుక్కల స్వైర విహారం

మోపాల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో కుక్కల బెడద పెరిగిపోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని గ్రామీణ ప్రజలు వాపోతున్నారు. ఒక్కొక్క గ్రామంలో 35 నుంచి 40 కుక్కల వరకు ఉన్నాయని పలు గ్రామాల ప్రజలు తెలిపారు. కుక్కలు గ్రామాల్లో పెరుగుతున్నా గ్రామస్థాయి అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో కుక్కలు పెరిగిపోవడంతో ఇంట్లో నుండి బయటకు రావాలంటేనే భయంగా ఉందని పలు గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కుక్కలు మనుషుల మీద పడి దాడి చేస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో పెరుగుతున్న కుక్కల నియంత్రణ కోసం అధికారులు ఎవరూ పట్టించుకున్న పాపానపోవడం లేదని పలు గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. కుక్కలు చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు దాడి చేస్తున్నాయని తెలిపారు. కుక్కలు మనుషుల మీదనే కాకుండా పశువు లు, మేకలు, గొర్రెలపై దాడి చేసి చంపుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. కుక్క కాటుకు ముదక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కోసారి ఇంజెక్షన్ లేకపోవడంతో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సివస్తుందని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ప్రైవేటులో ఇంజెక్షన్ కొనాలంటేనే ఎక్కువ ధరకు అమ్ముతున్నారని తెలిపారు. గ్రామాల్లో పెరుగుతున్న కుక్కల బెడదను వెంటనే నివారించకపోతే ప్రజలు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి వస్తుందని తెలిపారు. ఒకప్పుడు గ్రామాల్లో కోతుల బెడద ఉంటే గ్రామాభివృద్ధి కమిటీ పెద్దలు తప్పించుకొని కోతులను పట్టించి అడవు ల్లో వదిలివచ్చేవారని ఇప్పుడు కుక్కల నియంత్ర ణకు పట్టించుకోకపోవడంతో తమ ప్రాణాలను కాపాడేవారు కరువయ్యారని పలు గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మా ప్రాణాలను కాపాడండి..

● చిన్న గంగారాం, ముదక్‌పల్లి



గ్రామాల్లో పెరిగిపోతున్న కుక్కల బెడద నుంచి మమ్మల్ని కాపాడండి. మనుషుల మీదనే కాకుండా మూగ జీవాలైన పశువులు, మేకలు, గొర్రెలపై కూడా దాడి చేసి చంపేస్తున్నాయి. కుక్కల దాడిలో 60 వేల రూపాయలు విలువచేసే మా పశువు మరణించిందని నాకు ఎవరూ సాయం చేయలేదు. గ్రామాల్లో పెరుగుతున్న కుక్కల బెడదను నివారించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

జాతరకు ముస్తాబైన శబరిమాత ఆలయం

● నేడు శబరిమాత 54వ వార్షిక మహోత్సవం ● నేడు దత్త జయంతి
● రేపు సద్గురు శబరిమాత పాదుకా పూజ జాతరకు ఏర్పాట్లు చేసిన ఆశ్రమ కమిటీ

తాడ్వాయి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శ్రీ పరమాహంస సచ్చిదానంద సద్గురు శబరిమాత 54వ వారికోత్సవాలకు పూర్తి ఏర్పాట్లను చేసినట్లు శబరిమాత ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల కొంగు బంగారంగా కోరిన కోరికలను నెరవేర్చే అమ్మవారు తాడ్వాయిలో వెలసిన సందర్భంగా దత్త జయంతి రోజున వార్షిక మహోత్సవాలను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి మహారాష్ట్ర, బీదర్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో అమ్మవారి భక్తులు తరలివస్తారు. భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం దత్తజయంతి మహోత్సవాన్ని నిర్వహిస్తారు. సోమవారం శబరిమాత దివ్య పాదుక పూజలను వీధుల గుండా ఊరేగించి పాదుకపూజ మహోత్సవాన్ని నిర్వహిస్తారు. ప్రతీ వారికోత్సవం రోజు తాడ్వాయి ఆశ్రమంలో నిత్య పూజార్చన, మహాభిషేకం, అఖండనామ సంకీర్తన, జప్నా తప పారాయణ, పురాణ హరికథ ధార్మిక ఆధ్యాత్మిక ఉపన్యాస ప్రవచన రథోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలతో భక్త జన సమారాధన తదితర విశేష కార్యక్రమాలతో అత్యంత భక్తితో మహా వైభోగంగా జాతరను నిర్వహిస్తారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భజన బృందాలచే సంగీత విభావరి నామ సంకీర్తనలు ఆలపిస్తారు. ఇందులో తాడ్వాయి, కరీంనగర్, బీదర్, ఎంప్రీయాల్, కామారెడ్డి, హైదరాబాద్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహారాష్ట్ర బృందాలు భజన కార్యక్రమం లో పాల్గొంటాయి. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ ఘటన లు జరగకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అత్యంత వైభవంగా రెండు రోజుల పాటు జరిగే శబరిమాత జాతర తాడ్వాయి మొత్తం శబరిమాత జపంతో మార్మోగనున్నది. భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలను కూడా ఏర్పాటుచేశారు. ఈ శబరి మాత జాతరకే కాక ఆశ్రమంలో నిత్య అన్నదానాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలో అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.


ఊరేగింపునకు ముస్తాబైన రథం


శబరిమాత 54వ జయంతి వేడుకలకు ముస్తాబైన ఆలయం

కాస్మెటిక్స్ చార్జీల పెంపు హర్షణీయం

● ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి
● పండుగలా ప్రారంభ కార్యక్రమం

భిక్కనూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టల్స్‌లో విద్యార్థులకు డైట్, కాస్మెటిక్స్ చార్జీల పెంపు హర్షణీయమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో డైట్, కాస్మెటిక్స్ పెంపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గురుకులాలు, హాస్టల్స్‌లో విద్యార్థులకు గతంలో డైట్, కాస్మెటిక్స్ చార్జీలు చాలిచాలని విధంగా ఉండేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల డైట్, కాస్మెటిక్స్ చార్జీల పెంపుతో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించవచ్చునన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని గురుకులాలు, హాస్టల్స్, పాఠశాలలను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. కాగా భిక్కనూరు మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్‌లో డైట్, కాస్మెటిక్స్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, డీఎల్‌పీవో శ్రీనివాస్ ప్రారంభించారు. భిక్కనూరు వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో పండుగలా నిర్వహించగా ఆయా పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్, ఎంఈవో రాజ్ గంగారెడ్డి, ఆయా గురుకుల పాఠశాలల, హాస్టల్స్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అడిషనల్ కలెక్టర్ విక్టర్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో ప్రభుత్వం ఇటీవల 40 శాతం పెంచిన కామన్ మెనూ విడుదల విడుదల చేశారు. అనంతరం విద్యార్థులకు కాస్మోటిక్ కిట్లను పంపిణీ చేశారు. పాఠశాల తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, తహసీల్దార్లు అల్లం మహేందర్ కుమార్ పాల్గొన్నారు.


భిక్కనూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

విద్యార్థులు లక్ష్యం ఏర్పరుచుకుని ముందుకు సాగాలి

ఎల్లారెడ్డి: మెస్ చార్జీల పెంపు అనేది ఎప్పటి నుంచో ఉన్న డిమాండ్ అని దానిని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెర వేర్చిందని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన లంచ్ ఆఫ్ కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్లి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ సావిత్రికి సూచించారు. అంతకుముందు విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా బొకే అందించి ప్రజాప్రతినిధులను స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, మహమ్మద్ నగర్ మండల ఎంఈఓ అమర్ సింగ్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, ఎంఈఓ వెంకటేశం, ఎంపీడీవో ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయి బాబా, కౌన్సిలర్ నీలకంఠం, నాయకులు గాదె తిరుపతి, ప్రిన్సిపాల్ మాడ సావిత్రి, వైస్ ప్రిన్సిపల్ పుష్ప, ప్రమీల ఉపాధ్యాయ బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డి మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న కేసీ విక్టర్


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ శ్రీకాంత్


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎస్పీ సింధూశర్మ

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

● ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డిటౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్పీ సింధూశర్మ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో నూతన మెనూ షీట్‌ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహార ప్రణాళికను అమలుచేస్తుందని వారికి మంచి రుచికరమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థి దశనుంచి క్రమశిక్షణ, మంచి నడవడికతో టీచర్‌లు చెప్పె పాఠాలు శ్రద్ధగా వినాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గడిరోడ్డులో గల బీసీ బాలుర వసతిగృహం, ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహాలలో సైతం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్‌లు పవన్, చిరంజీవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి విరాళం అందజేత


ఆలయానికి విరాళం అందజేస్తున్న దాత

తాడ్వాయి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హనుమాన్ ఆలయానికి శనివారం భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతి కోసం ట్యాంకును విరాళంగా అందజేశారు. భక్తుల దాహార్తి తీర్చినందుకు విరాళ దాత రాజాగౌడ్‌ను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ రావు, సంగారెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని పాదయాత్ర


పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గాంధారి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని భోగేశ్వరాలయంలో శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మండలంలోని పొతంగల్ కలాన్ సమీపంలోని బుగ్గరామేశ్వరాలయం వరకు పాదయాత్ర కొనసాగించారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు మంత్రి పదవి రావాలని ఈ పాదయాత్ర చేపట్టినట్లు వివరించారు. దాదాపు 8 కిలోమీటర్ల వరకు పాదయాత్ర సాగించారు.

సదాశివనగర్‌కు చేరుకున్న గోరక్ష మహా పాదయాత్ర


పాదయాత్ర చేస్తున్న వారికి స్వాగతం పలుకుతున్న మండల వాసులు

సదాశివనగర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గోమాతను రక్షించుకుందాం.. భూమాతను కాపాడుకుందాం అంటూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన గోరక్ష మహాపాదయాత్ర శనివారం సదాశివనగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో గురుస్వామి హోటల్‌రాజు పాదయాత్ర నిర్వాహకులకు ఘన స్వాగతం పలికారు. 77 రోజులు 2500కి. మీలు కొనసాగిన పాదయాత్ర కామారెడ్డి కొత్తబస్టాండ్ సమీపంలో ఉన్న లక్ష్మీగణపతి దేవాలయంకు నేడు చేరుకోనున్నట్లు తెలిపారు.

గంగపుత్ర ఆలయానికి గ్రానైట్ అందజేత

దోమకొండ, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): బీబీపేట గంగపుత్ర ఆలయానికి శనివారం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గ్రానైట్ రాయిని అందించారు. గతంలో ఆయా కులస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ఆలయాలకు అందించాల్సిన వస్తువులను పనులను చేస్తున్నారని బీజేపీ నాయకులు తెలిపారు. తమ గుడికి సహకారం అందిస్తున్నందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని గంగపుత్ర కులస్థులు తెలిపారు.

టీటీడీలో రేపటి నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

బీర్కూర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో ఈ నెల 16 నుంచి జనవరి 13 వరకు ధనుర్మాసోత్సవాలు ప్రారంభం అవుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభం


ఆయుష్మాన్ మందిర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కామారెడ్డిటౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఎన్‌జీవోఎస్ కాలనీలో శనివారం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమియోపతి మందులను వాడితే ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని వైద్యులు సూచిస్తున్నారని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వెంకటేశ్వర్లు, మల్లిక, నీలిమ,రాజ్యలక్ష్మీ,విజయ,నసీమ్‌సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో లోక్ అదాలత్ ద్వారా 1003 కేసుల పరిష్కారం


ఎల్లారెడ్డిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయాధికారి

ఎల్లారెడ్డి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న మున్సిఫ్ కోర్టులో శనివారం న్యాయాధికారి హారిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1003 మూడు కేసులు పరిష్కారమైనట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. క్రిమినల్ కేసులు 81, కుటుంబ తగాదాలు నాలుగు, సైబర్ నేరాలు 11, పీటీ కేసులు 903, ఆబ్కారి శాఖ నాలుగు కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హారిక మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని కక్ష్య సాధింపులతో సమయాన్ని వృథా చేసుకోకూడదని సమయం చాలా విలువైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెప్పే పేర్లు న్యాయవాదులు గోపాలరావు, నామ శ్రీకాంత్, సీఐ రవీందర్ నాయక్, ఆబ్కారి సీఐ షాకీర్ అహ్మద్, ఎస్సై బొజ్జ మహేష్, కోర్టు సిబ్బంది రాజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

18న క్రాస్‌కంట్రీ ఎంపికలు

కామారెడ్డి టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18న జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో క్రాస్ కంట్రి ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధానకార్యదర్శి అనిల్ తెలిపారు. స్త్రీ, పురుష విభాగాలతో పాటు అండర్-20, 18, 16 విభాగాలలో 10,8,6,4,2 కిలోమీటర్ల ఎంపికలు ఉంటాయని తెలిపారు. పోటీలలో పాల్గొనేవారు ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్ జిరాక్స్ ను తీసుకునిరావాలని తెలిపారు.

కొచ్చెరి మైసమ్మ ఆలయానికి విరాళం అందజేత


ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న దృశ్యం

నసురుల్లాబాద్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మైలారం గ్రామ శివారులో గల కొచ్చెరి మైసమ్మ ఆలయ అభివృద్ధి కోసం ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బోధన్ నివాసి ముమ్మనేని శివరామకృష్ణ శనివారం ఆలయ కమిటీ సభ్యులకు పదివేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు డాక్టర్ సాయిలు మాట్లాడుతూ మైసమ్మ ఆలయానికి రోజు రోజుకు భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో పాటు భక్తులు మైసమ్మ ఆలయానికి పోటెత్తుతున్నారన్నారు. భక్తుల కోరికలు తీర్చే తల్లి కొచ్చెరి మైసమ్మ అని పేర్కొన్నారు. ఎల్ఐసి డెవలప్‌మెంట్ ఆఫీసర్ శివరామకృష్ణ కొచ్చెరి మైసమ్మ ఆలయ కమిటికి విరాళం అందజేయడంతో అతనికి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెర్క శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సాయిరాం యాదవ్, జగన్, వడ్ల వెంకట్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత


మైలారంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న నాయకులు

నసురుల్లాబాద్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నస్రులాబాద్ మండలం మైలారం గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు.. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సాయిరాం యాదవ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన అఫ్రిన్ బేగం రూ.20 వేలు, గులాం అలీకి రూ.26 వేల చెక్కులను అందజేశామన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహేందర్, నాయకులు చంద్రాగౌడ్ గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ వద్ద ఒకరి బైండోవర్

మాచారెడ్డి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి అనవసరంగా డయల్ 100కు కాల్ చేస్తూ పోలీసుల సమయాన్ని వృథా చేస్తున్న బానోత్ రమేష్‌ను శనివారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయంలో ఉపయోగపడే డయల్ 100ను వృథాకు వాడవద్దని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.



టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన లింగంపేట కాంగ్రెస్ నాయకులు

లింగంపేట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీ తాడూరి బాలాగౌడ్ మనుమడు అనిల్‌గౌడ్, మాజీ టీపీసీసీ మైనారిటీ ఉపాధ్యక్షుడు ఫతియోద్దీన్‌లు శనివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిశారు. వారు ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయింపులో సహకారం అందించాలని ఆయనను కోరినట్లు వారు తెలియజేవారు. తనవంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపినట్లు వారు తెలియజేశారు.

నూతన బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలి

కామారెడ్డిటౌన్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని మండలాల్లో బూత్‌కమిటిలు ఏర్పాటుచేయాలని బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శనివారం బీజేపీ సభ్యత్వ నమోదు, క్రియాశీల సభ్యత్వనమోదు,బూత్,మండల కమిటిల ఎన్నికలవిషయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల్లో అర్హత సాధించిన బూత్‌లలో నూతనంగా బూత్‌కమిటిలు ఏర్పాటుచేయాలని ఒక బూత్‌లో 100 ప్రాథమిక సభ్యత్వాలు అయితేనే బూత్ కమిటి ఎన్నిక జరగాలని తెలిపారు. బూత్ కమిటీల ఎన్నిక అనంతరం అందరి సమన్వయంతో మండల కమిటి ఏర్పాటుచేయాలని అన్నారు.బూత్‌కమిటిలే పార్టీకి పునాదులని బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటేనే అన్ని స్థాయిలో ఎన్నికలుగెలువగలమని మహారాష్ట్రలో పార్టీ అదేవిధంగా విజయం సాధించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అరుణతార, నాయకులు మురళిధర్‌గౌడ్, బాణాల లక్ష్మారెడ్డి, చిన్నరాజులు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సంఘ సమావేశం

రాజంపేట, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మహిళా గ్రామ సంఘం సమావేశాన్ని శనివారం నిర్వహించినట్లు జల్ జీవన్ ఉమెన్ ఎంప్లాయిమెంట్ సొసైటి డైరెక్టర్ వెంకటలక్ష్మీ తెలిపారు. గ్రామ సంఘాల్లో జల్‌జీవన్, ఉమెన్ ఎంప్లాయ్‌మెంట్ సొసైటీ ద్వారా సంఘ సభ్యులతో సంస్థ చేస్తున్న రకరకాల పనులు వివరించామని తెలిపారు. మహిళలు టైలరింగ్, పేపర్‌ప్లేట్స్ కాకుండా అనేక రకాల టిఫిన్ ప్లేట్స్, టీ కప్స్, వాటర్ గ్లాసులు, వాటర్ బాటిల్స్ తయారిపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ, శ్రీనివాస్, వీఏ భవాని సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించేలా కృషి

● మాజీ జేఏసీ నాయకుడు రాజారాం యాదవ్

బాన్సువాడ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రతతో పాటు ఆరోగ్య భద్రత కల్పించేలా కృషి చేస్తానని మాజీ జేఏసీ నాయకులు రాజారాం యాదవ్ అన్నారు. శనివారం బాన్సువాడ పట్టణం లోని సాయి కీర్తి జూనియర్ కళాశాలలో పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలకు ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్, అధ్యాప కులకు పించన్లు, అదేవిధంగా ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బాన్సువాడలోని ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు కళాశాలల యాజమాన్యం పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలివెళ్లిన కురుమలు

రామారెడ్డి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని కోకాపేటలో నూతనంగా నిర్మించిన దొడ్డి కొమురయ్య కుర్మ ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవం కార్యక్రమానికి రామారెడ్డి మండల కుర్మ సంఘం నేతలు బయలుదేరారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కుర్మ సంఘ సభ్యులకు జెండాను ఊపి కాన్వాయ్‌ను శనివారం ప్రారంభించారు. రామారెడ్డి మండల కుర్మ సంఘం నేత కందూరి లింబాద్రి కుర్మ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జీర్లమహేష్ కుర్మ, పోసానిపేట్ కుర్మ సంఘము నాయకులు చెలిమేటి గంగాధర్, కుర్మ, గొల్లపల్లి, కందూరి సుమన్ కుర్మ, పల్లె మహిపాల్ కుర్మ, నాయకులు, మండల నాయకులు, కుర్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి హుండీ లెక్కింపు

బిచ్కుంద, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని అయ్యప్ప గుడిలో స్వామివారి హుండీని అయ్యప్ప సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు. మొత్తం రూ.78 వేల నగదు, బంగారం, వెండిని భక్తులు సమర్పించారని కమిటీ చైర్మన్ అస్వత్‌వార్ తెలిపారు. ప్రతీ సంవత్సరం లాగానే పడిపూజ నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు.

వరి నారును ధ్వంసం చేసిన పందులు

నాగిరెడ్డిపేట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోలి లింగాల్ గ్రామ శివారులో వేసిన నారు మడిని గ్రామంలోని ఊర పందులు ధ్వంసం చేశాయని బాధిత రైతు శివకుమార్ శనివారం తెలిపారు. గ్రామంలో ఊర పందులు విపరీతంగా ఉన్నాయని, గ్రామంలోనూ, గ్రామ శివారులో విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, పంట పొలాల్లో తిరుగుతూ వరి నారుమళ్లను తొక్కి పాడు చేసి తీవ్రంగా నష్టపరుస్తున్నట్టు ఆయన తెలిపారు. పందుల యజమానులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. తన నారు మడులను తొక్కి ధ్వంసం చేసి నష్ట పర్చడంతో, పందుల యజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు రైతు శివకుమార్ తెలిపారు.


గోలిలింగాల్‌లో వరి నారును తొక్కి పాడుచేసిన పందులు

పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెద్దకొడప్‌గల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పెద్దకొడప్‌గల్ సహకార సంఘ పరిధిలో గల రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలంటూ మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు పెద్ద కొడప్‌గల్ సహకార సంఘ పరిధిలో 12 వందల రైతులు రుణాలు తీసుకుంటే వారిలో కేవలం 400 మంది రైతుల రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయని తెలిపారు. రుణమాఫీ కాని రైతులంతా 2 లక్షల లోపు రుణం తీసుకుని మాఫీకి అర్హత ఉన్న సహకార సంఘ సిబ్బంది తప్పిదంతో రుణ మాఫీ కాలేదని తెలిపారు. దీనికి స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, నాయకులు చిప్ప మోహన్, సంజీవ్ గొండ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి	- రోటి కపడా రోమాన్స్
దర్శన్	- మిస్ యూ
ప్రియా 70	- పుష్ప-2
ప్రియా 35	- ఫణి

బాన్సువాడ

మహేశ్వరి	- పుష్ప-2
వెంకటేశ్వర	- ఝాన్సీ ఐపీఎస్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	160
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

